ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 13.08.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో గత 48 గంటల్లో భారీ వర్షాల వల్ల పలు ప్రాంతాలు జలమయం కావడంతో.. జనజీవనం అస్తవ్యస్తం అయింది.

2. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

3. బంగాళాఖాతంలో ద్రోణి కారణంగా తెలంగాణలో వచ్చే 5 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది.

4. తెలంగాణకు సెమీ కండెక్టర్ ప్రాజెక్టు మంజూరు చేయడంలో కేంద్రం వివక్ష చూపుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు.

STATE RAINS

రాష్ట్రంలో పలు జిల్లాల్లో 48 గంటలుగా తీవ్రమైన వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించి, నీటి నిల్వలు ఏర్పడి.. జనజీవనానికి అంతరాయం కలిగింది. ఇందువల్ల రాష్ట్రంలో అత్యవసర చర్యలు తీసుకున్నారు. పాఠశాలలను మూసివేశారు. గత 24 గంటల్లో మంచిర్యాల జిల్లాలో 93.2 మి.మీ, కొమురం భీం అసిఫా బాద్ జిల్లాలో అత్యధికంగా 93.1 మి.మీల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో నికరంగా 28 మి.మీల వర్షపాతం నమోదైంది. వరంగల్, జనగాం, హనుమకొండ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తీవ్ర వర్షప్రభావం ఉంది. పరిస్థితిని పర్యవేక్షించేందుకు రాష్ట్ర పాలనాయంత్రాంగం రెవెన్యూ, నీటి పారుదల శాఖ సిబ్బందిని రంగంలోకి దింపింది.

PTC

RAINS

హైదరాబాద్ లో నిన్నటి నుంచి కురిసిన వర్షాలకు పాత నగరంలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. యాకత్ పుర, లలితా బాగ్, అఫ్జల్ సాగర్, గౌస్ నగర్, శహీర్ నగర్ తదితర ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాల ఇళ్లు నీట జలమయం అయినట్లు జీహెచ్ఎంసీకి  పలు ఫిర్యాదులు అందాయి. రోడ్లపై వాహనాలకు అంతరాయం కలిగింది. ఇలా ఉండగా.. నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు జీహెచ్ఎంసీ అధికారులు అత్యంత అప్రమత్తత ప్రకటించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రేపు పాఠశాలకు సెలవు ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనోజ్ చౌదరి అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

MSL

ADVISORY:

హైదరాబాద్ లో ఈ నెల 15 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. కార్లు, బైకులపై వెళ్లే వారు సడెన్ బ్రేకులు వేయొద్దని కూడా సూచించారు.

PN

PONGULETI

ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మరో 4 రోజులు రాష్ట్రంలో కుండపోత వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మంత్రి ఈ మేరకు సూచించారు. కాగా, రెవెన్యూ శాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి.. నీటిపారుదల, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్డు భవనాలు, పోలీసు శాఖ సన్నిహిత సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు. జిల్లా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాలు ఎదుర్కొంటున్న హనుమకొండ, వరంగల్,

జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు ఒక ప్రకటన తెలియజేశారు.

PN

WEATHER

రాష్ట్రంలో వచ్చే 5 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. రేపు మూడు తెలంగాణ జిల్లాలకు రెడ్ హెచ్చరికను, 9 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక, 22 జిల్లాలకు పసుపురంగు హెచ్చరికను జారీ చేస్తూ.. IMD డైరెక్టర్ జనరల్ డాక్టర్ కే. నాగరత్న

SOUND BYTE

రాష్ట్రంలో మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికను, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాల పల్లి, కామారెడ్డి, మహబూబాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు, మిగిలిన జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేశారు.

SDP

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణలో రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సహాయక చర్యలకు సహకరించాల్సిందిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కోరారు. ఈ సందర్భంగా NDRF బృందాలను పంపాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఇందుకు అమిత్ షా స్పందిస్తూ.. ఇప్పటికే NDRF బృందాలను రాష్ట్రంలో అందుబాటులో ఉంచామని, అవసరమైతే.. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు అదనపు బృందాలను కూడా పంపిస్తామని తెలిపారు.

DESK

బండి సంజయ్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ , సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లకు ఫోన్లు చేసి జిల్లాల్లో ఇప్పటి వరకు కురిసిన వర్షాలు , జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. న్యూఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి .. రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్తల ను జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, సందీప్ కుమార్ ఝాలను అడిగి తెలుసుకున్నారు.

PTC, కరీంనగర్ జిల్లా

పొన్నం ప్రభాకర్..

సమాజం లో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని , మత్తుపదార్థాలకు అలవాటు అయితే జీవితాలు నాశనం అవుతాయని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీ లో మంత్రి మాట్లాడుతూ.. మాదకద్రవ్య వ్యతిరేక సైనికులుగా యువత తయారు కావాలని కోరారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తే 1908 కి సమాచారం ఇవ్వాల ని మంత్రి కోరారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ఈరోజు యాంటీ డ్రగ్స్ కార్యక్రమం పై యువత కు అవగాహన కల్పిస్తూ పట్టణం లో మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

BYTE

PTC

POLICE:

నషా ముక్త్ లో భాగంగా ఈరోజు హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ఐజీపీ ఎం. రమేశ్ అధికారులు సిబ్బందితో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని ముఖ్యంగా యువతను మాదక ద్రవ్యాల నుంచి కాపాడాటనికి కష్టపడి ఉన్నామని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వాడకం ప్రజారోగ్యం, భద్రతకు రానున్న యువతరానికి పెద్ద ముప్పు అని చెప్పారు.

DESK

SRIDHAR BABU

కేంద్రప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని రాష్ట్ర ఐటీ,  పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. ఇండియా సెమీ కండెక్టర్ మిషన్ కింద కేంద్ర క్యాబినెట్ ఒడిశాకు రెండు, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు ఒక్కొక్కటి చొప్పున సెమీ కండక్టర్ ప్రాజెక్టును కేటాయించిందని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎకరం భూమి కూడా కేటాయించనప్పటికీ కేంద్రం ఈ ప్రాజెక్టును కేటాయించగా.. తెలంగాణ రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో 10 ఎకరాల భూమిని కేటాయించి, అన్ని అనుమతులు పొందినప్పటికీ కేంద్రం ఈ ప్రాజెక్టు కేటాయించలేదని.. శ్రీధర్ బాబు విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని శ్రీధర్ బాబు కోరారు.

PN

SC:

హైదరాబాద్ కంచె గచ్చిబౌలిలో వృక్షాల పూర్తి పునరుద్ధరణకు మంచి ప్రతిపాదన సమర్పించాలని అంటూ సుప్రీంకోర్టు ఈరోజు తెలంగాణ ప్రభుత్వానికి ఆరు వారాల గడువు ఇచ్చింది. ఆ ప్రదేశంలో కూల్చివేసిన వృక్షాలను పునస్థాపించాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, న్యాయమూర్తి కే. వినయ్ చంద్రన్ తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేస్తూ.. అటవీ ప్రాంతాలను పునరుద్ధరించవల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధికి ధర్మాసనం వ్యతిరేకం కాదని.. అయితే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

DESK

సంగారెడ్డి

మరణించిన తర్వాత కూడా బతకడం కేవలం అవయవదానం ద్వారా మాత్రమే సాధ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డిలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో అవయవదానం పై అవగాహన పెంపొందించాలని కోరారు. అవయవ దానంలో దేశంలోనే తెలంగాణ, ముందు ఉండడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. అవయవ దానం ద్వారా ప్రాణదాత లక్ష్యాన్ని కొనసాగించడానికి మనమందరం ప్రతిజ్ఞ చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.

PTC